శ్రీ మహాగణాధిపతయేనమః

శ్రీ

భక్తవత్సలశతకము.

ఇయ్యది

పతీ సూర్యనారాయణమూర్తి

విరచితము.



తొలికూర్పు 1000 ప్రతులు.

మహాకాళీ ముద్రణాలయమున ముద్రితము.

విజయనగరము.

1927.

ఈగ్రంథము వలయువారు గ్రంథకర్త, పేట, మాడుగులు, విశాఖపట్టణముజిల్లా అనివ్రాయవలెను

[దీనివెల రు 0-2-6

పీఠిక.



పాఠక మహాశయులారా!


ఈగ్రంథము నాచే రెండేండ్లక్రిందట రచింపఁబడిన దయ్యు నేఁటివఱకు సజ్జనుల సహాయమబ్బమి నచ్చొత్తింపఁబడలేదు.

నేఁటికి మా మిత్రులగు బ్రహ్మశ్రీ బంకుపల్లె నరసింగరావుగారి ప్రోత్సాహమునను సజ్జనసమాదరణచేతను ముద్రింపించఁగల్గితి. ఇయ్యది నాచేఁ బ్రప్రథమమున రచింపఁబడినదగుటచే నెక్కుడుదోషంబులుండవచ్చును. వానినన్నిఁటిని దయాసమన్వితులరై నాకుఁ దెల్పినచో నీగ్రంథమునకుఁ బునర్ముద్రణాభాగ్యమబ్బెనేని సవరించుకొనెదను. ఈశతకమును సదాక్షరాచరణలోనుంచి తదితరగ్రంథములు రచించుటకు నన్ను బ్రోత్సహింపఁ బ్రార్థించుచున్నాను.

ఇట్లు,

మాడుగుల,
20—11—1926.

సుజనవిధేయుఁడు,
పతీ సూర్యనారాయణమూర్తి.



భక్తవత్సల శతకము.

ఉ॥ శ్రీకమలోద్భవాదినుత! ♦ శీతమయూఖదినేంద్రనేత్ర! శో
భాకర! పాండుపుత్త్రపరి ♦ పాలనశీల! దయావిశాల! ల
క్ష్మీకర! యాదిదేవ! పర ♦ మేశ! రమాప్రియ! గానలోల! వే
దాకర! మౌనివందిత! స ♦ దా నినుఁ గొల్చెద, భక్తవత్సలా!॥ 1

ఉ॥ నాదగు వాక్కు నన్నిలిచి ♦ నన్నుఁ గృతార్థునిఁ జేసి యీక్రియన్
మోదముఁ గల్గఁజేసి యఘ ♦ ముల్ దొలఁగించుచు సుస్వరావళి
న్నాదగు జిహ్వ వెల్వడెడు ♦ నట్లుగఁ జేసెడు వాగ్వధూమణిన్
మోదమెలర్ప మ్రొక్కెదను ♦ ముందిడి కైకొను భక్తవత్సలా॥ 2

ఉ॥ నిర్జితవైరి! నీవినుతి ♦ నేనొనరించెడి పట్లనాకువి
స్ఫూర్జితబుద్ధి నిచ్చి కడు ♦ శోభ యెలర్పఁగ విఘ్నసంతతిన్
దుర్జయశక్తిఁ జూపి వెసఁ ♦ దోలుటకై పొలుపొందు భక్తితో
ధూర్జటినందనున్ గొలఁతు ♦ దొల్దొలుతన్ మది భక్తవత్సలా॥ 3

ఉ॥ వ్యాసుని గొల్చి వండితన ♦ భారవి భారవి నేనుతించి సం
తోసమునందు తిక్కనను ♦ దోఁచు వేడుకచే దలంచి యా
భాసురకీర్తివంతుఁడగు ♦ బమ్మెరపోతన నెంచి యింకనుం
గైసరబృందముం దలఁచి ♦ కైకొని మ్రొక్కెద భక్తవత్సలా॥ 4

చ॥ దినకరచంద్రనేత్ర! జగ ♦ దీశ! కృపాకర! యాదవాన్వయా
సనకసనందనాదిముని ♦ సన్నుత! నందయశోదనందనా!
మనమున నూహఁ జేసి యొక ♦ మానిత పద్యశతంబు జెప్పెద
న్ననుఁ గొని దీనిఁ గైకొనుము ♦ కౌరవశిక్షక! భక్తవత్సలా॥ 5

ఉ॥ కరమున రక్తినిస్థలంతుఁ ♦ గాలునిదర్పర శిశుఁబాపిన
న్నరమరలేకఁబ్రోవఁగల ♦ నాథుఁడవీవని నమ్మియుంటినే
పరమును వేఁడఁబోను నవ ♦ పద్మదళాక్ష! హరీ! రమావరా!
సురవిరలీలనమ్మనుపు ♦ సుందరరూపక! భక్తవత్సలా॥ 6

ఉ॥ భాసురరూప! యోగిజన ♦ పాలక! యోగజరాజరక్షణా
దాసులలోన దాసునిఁగ ♦ దప్పకనన్నని బ్రోవుమయ్య? సం
తోసముఁగూర్పుమయ్య కృప ♦ తోఁ బెను సౌఖ్యమొసంగుమయ్య నా
దోసములెన్నియున్ననవి ♦ దూరముసేయుము భక్తవత్సలా॥ 7

ఉ॥ నీహముతోడ నిన్నెలంతు ♦ నీరజబాంధవు సాక్షిగాఁగనో
దామరనాభ! యోవరద! ♦ దానవమర్దన! శిష్టపాలనా
సేవముఁగూర్పవయ్య నినుఁ ♦ జిత్తమునందిడు భక్తపాలికిన్॥
కామితమెల్లఁజేతువనుఁ ♦ గైకొనిపాడెద భక్తవత్సలా॥ 8

చ॥ కరుణదలిర్పఁ గాంచితివి ♦ కాననసీమ గజేంద్రనందనున్
వరములొసంగిబ్రోచితివి ♦ వాలిసుతుం గరుణాలవాల! యా
కరువలిపుత్రునాతనకుఁ ♦ గామితమెల్లను దీర్చితీవునా
సరవనుదెల్పినాకగడు ♦ సంతసమీఁగదె భక్తవత్సలా॥ 9

చ॥ సిరులను గోర్కి దెచ్చినిను ♦ వేడుకభక్తులు పూజఁజేతురో
సరసర! నాడు పద్మముల ♦ సన్నుతిసేసెడి పుష్పగుచ్ఛముల్
తెచ్చుచు గొదుపాదములఁ ♦ దప్పక పూజలు జేతు నయ్య సం
తరుణముఁజూచి బ్రోవుము వి ♦ దారితశాత్రవ! భక్తవత్సలా॥ 10

ఉ॥ ఎందుల వాఁడవీవు? కుల ♦ మెయ్యది? మిక్కిలి బీతి దేనికై?
మందిరమేది? నల్గొలఁచు ♦ మానవు లెట్టులఁ బ్రోతు? వారికే
మందఁగఁ జేయుచుందు? వభిమానము తోనను గొల్చువారలే
యండముగాఁగనుండెదరొ? చయ్యనఁ దెల్పవె భక్తవత్సలా॥ 11

చ॥ కమలని వాసిని జనుల ♦ కష్టములందొలఁగించు నట్టి యా
విమలసరోజనేత్రిని ♦ వేడుకగా వరించియుండె నీ
సముఁడగువాఁడు లేడుభువి ♦ సర్వమయుండవు శ్రీవరా వివా
దములనడంచి నన్నుఁ ♦ బరిపాలనసేయుమి భక్తవత్సలా॥ 12

చ॥ సుజనవశీకరా, యనుచు ♦ శోభగఁ బల్కు నివాక్యమేల ని
న్భజనలు సేయులేనికర ♦ పద్మములేల సురేంద్రవందితా
నిజముగ నీకథల్వినని ♦ నీచపు కర్ణము లేలనయ్యయో
త్రిజగము నా! కృపాకర! హ ♦ రీ! పరమేశ్వర! భక్తవత్సలా॥13

ఉ॥ పక్షిసులాగ్రవాహా! పశు ♦ పాలక! చక్రధరా! పరాత్పరా!
రాక్షసవంశనాశనక ♦ రా! సురనాయకసోదరా! హరీ
యీక్షితిలోన నిన్ను స్తుతి ♦ యింపని జన్మమదేల మాధవా!
యీక్షణమాదిని న్నుతి ♦ యింపఁగఁజేసెద భక్తవత్సలా! 14

ఉ॥ "హేయమటంచు నెంతురిల ♦ నీవిషయాది సమస్తభోగముల్
కాయము శాశ్వతంబని" య ♦ కల్మషయోగులు పల్కుచుందురో
మాయనిధీ! సునుంగనఁగ ♦ మానవులెంతటివారలయ్యునా
కాయము నన్యమౌవిధము ♦ గానొనరింపుము భక్తవత్సలా॥ 15

ఉ॥ నంసున్నిముగ్ధపట్టిప, య ♦ నాథులఁ బ్రోవఁ జెడి పోరిడవీవు. సం
క్రిదన సోదరులవు! రాసుతు గర్వమడంచినాఁడ, వా
దుందుభినామ రాక్షస ♦ ద్రుంచిన వాలినడంచినావు, గో
బృందము గాచినాఁడ ♦ ప్రీతిభజించెద భక్తవత్సలా॥ 16

ఉ॥ పన్నగరూప! మాని ♦ మానక నీపదయుగ్మ మేను నే
జన్మములెత్తినన్విడ జాలనటంచును బల్కుచుంటినా
జన్మము తోడ నిన్గొలఁతుఁ ♦ జయ్యవనన్దయ నేలుమయ్యనిన్
మన్మనమందు నిల్పెదను ♦ మత్ప్రవతోదుత భక్తవత్సలా॥ 17

చ॥ కనలుచు మన్న యగ్నితును ♦ కన్ రహిమీరఁగఁబట్టవచ్చు వే
దనలను గుందవచ్చుఁ బులి ♦ దాడల కోటులఁ దీయవచ్చుఁగా
ననము నన్నన్న సర్పముల ♦ నఁకము కేచ్చుకో సంగవచ్చుని
న్ననవరతంబుఁ గొల్చుటక ♦ నంగన సాధ్యము భక్తవత్సలా॥18

చ॥ మనుజులసృష్టిఁ జేయుచును ♦ మానక వారలఁగిట్ట జేతువే
ధనమునొసంగినీవు నిలఁ ♦ దప్పక దానిని తూలఁజేతువే
దనలను గుందఁజేసి పిర ♦ తంబగు సౌఖ్యమునిచ్చు నీపవో
కనకసుచేలయంచునినుఁ ♦ గొనియాడెద భక్తవత్సలా॥ 19

ఉ॥ భక్తులఁ బ్రోవఁ గంకణము ♦ భవ్యకరంబునఁ గట్టితీవు రూ
ఢ శక్తివిభుండు విన్నతల ♦ శాత్రవవైరియటంచు గాథతన్
శక్తికొలందిఁ దావినుతి ♦ సల్పఁగ మోదమొసంగి నావున
న్యక్తిని బొందఁజేరితిగను ♦ మంచుగఁ జేయుము భక్తవత్సలా॥ 20

చ॥ జపతపముల్ నిరంతరము ♦ సల్పెడి యాగృహవాసిఁ గాంచినీ
వపరిమితానురాగమునఁ ♦ బల్మరుఁ గోర్కెలొసంగి వారిన
న్బ్రువఁ దరిఁజేర్చువట్టులనె ♦ తీరసి ప్రేమను నన్నుఁ జూడుమో
తపసులపాలిదేవ! వల ♦ దా? ననుఁ బ్రోవఁగ భక్తవత్సలా॥ 21

ఉ॥ సారసలోచనా! మునుపు ♦ సంద్రములో నొకరాక్షసేంద్రుఁడా
ధారముయుండపీవని మ ♦ దాంధతచేఁ గలియంగ లేకయా
నీరజగర్భు వేదముల ♦ నెమ్మదిగాఁగొని తెచ్చిడాగవే
భీరతుడంచితీవుగను ♦ భీకరమూర్తివి భక్తవత్సలా॥ 22

చ॥ ఘనమతి దేవదానవులు ♦ కవ్వపుఁగొండను సాగరంబులో
నునిచియ ధేచ్ఛగా పణితి ♦ లోత్తముఁ గవ్వపుఁ డాడ్రఁజేసివా
రనుదినము న్మథింపఁబడి ♦ నాగిరిభారము గాఁగ నీవువేఁ
జనికమఠాకృతిన్మలచి ♦ జయ్యన మోచితి భక్తవత్సలా॥ 23

ఉ॥ నరవర! నారదాదినుత! ♦ నాఁడు విరోధి సువర్ణనేత్రుఁడీ
ధరఁ బలుగాకియై యొనర ♦ దారుణభంగిని చుట్టబెట్టవే
గిరమునఁ గ్రిందిలోకమున ♦ కేగ వరాహపురూపుఁ దాల్చినీ
వరమర లేక వానిజముఁ ♦ బాలికిఁ బంపితి భక్తవత్సలా॥ 24

చ॥ తనయుఁడొనర్చు భక్తివర ♦ తంత్రితకాత్మ మరోసి క్రూరుఁడై
తనలుచఁ బుత్రుఁ జూచినఁ ♦ గంబమునందవలీలఁ జొప్పమం
చనడి హిరణ్యకశ్యపుని ♦ జంపితివీవు నృసింహమూర్తివై
నినుసదినెంచి మ్రొక్కెదను ♦ నిర్మలమానస భక్తవత్సలా॥ 25

ఉ॥ వంచనఁ జేయనెంచికడు ♦ వామనరూపముఁ దాల్చి యాబలి
న్గాంచి పదత్రయంబసుర ♦ నాథ ధరాతలదానమిచ్చినీ
వంచితకీర్తిఁ బొందుమని ♦ వానినుతించి బిరాన నీవునా
కాంచనపుదానమందుకొని ♦ కోర్కెలొసంగవె భక్తవత్సలా॥ 26

చ॥ పరువముఁగూడియున్నతరిఁ ♦ బింతమెలర్పఁగఁ బాపుమంబులో
నిరువదియొక్కమాఱు ద్ధముల ♦ నేర్పడఁ జల్పి ధరాధినాథులం
దరలఁగఁ జేసి యూరుధిర ♦ ధారలచేఁ బితృలోకదర్పణల్
సురచిరలీలఁ జల్పినయ ♦ శోనిధి! భార్గవ! భక్తవత్సలా॥ 27

చ॥ ఇనకులమందుఁ బుట్టియును ♦ నీశ్వరుయాగముఁ గావఁ దోడ్తునా
దనుజకులాంగనం దునిమి ♦ తాపసిభార్య యహల్యశాపము
న్వినయము మీరఁ దీర్చి వన ♦ వీథికి నేగియు వార్ధిఁ గట్టి రా
వణుని శిరంబుఁ ద్రుంచితివి ♦ భాస్కరవందిత! భక్తవత్సలా॥ 28

చ॥ ద్వివిదుని గూల్చి రుక్మియను ♦ వీరుని ద్రుంచి యశంబుఁ గాంచి యా
పవనసుతాంకు నర్జునుని ♦ వైరి సుయోధను పట్టణంబు నె
క్కువయగు కోపదీప్తిని దిఁ ♦ గూల్పఁగ నేచిన రామమూర్తి ని
న్నతిశరభక్తిఁ గొల్చెద ని ♦ సంగదె నా మొఱ భక్తవత్సలా॥ 29

చ॥ కలిమను డల్పఁగాఁ ద్రిపుర ♦ కాంతలనిష్ఠలు మాన్పి పార్వతీ
రమణునకున్ రయంబునఁ గ ♦ రాయుధసాధనపాళి నిచ్చియుం
బ్రిమడ మెరప సజ్జనుల ♦ రక్షణఁ జేసి బౌద్ధమూర్తివై
న్నమయ మెఱింగి బ్రోవుమిదె ♦ సంస్తుతి జేసెద భక్తవత్సలా॥ 30

ఉ॥ శ్రద్ధవహించినట్టి నిఖిలులఁ ♦ బాహుభవశక్తి సహింపఁ గూర్చుల
యుద్ధమునందు నేర్పరుల ♦ నూర్జితశక్తిమదేభదేహులం
గ్రుద్ధుల రాక్షసాధములఁ ♦ గూల్చెద వీవిఁక గల్కిమూర్తివై
శ్రద్ధ మెలర్పఁగాఁ గొలతు ♦ రాక్షసభీకర! భక్తవత్సలా॥ 31

ఉ॥ వేయికరంబులున్నను గు ♦ వేరునిసాటిగఁ గీర్తిఁ గల్గినం
జాయమగండు నైలియఁ ♦ జాలకసిదగు నేత్రమయ్యెవా
ప్యాయన మొందఁజేసిదుప ♦ పంకజముల్ నెరయ్యిమ్ము నాఁడన
గ్వాయివిశంబులన్నిటి ♦ వేడుకఁ బ్రోవుము భక్తవత్సలా॥ 32

ఉ॥ కేశవనామ! కంసకరి ♦ కేసరి! నీరజపత్రలోచనా
యీశ! భవద్విలాసముల ♦ నీశ్వరుఁడైన నుతింపనేరఁడీ
వాశిశుపాలు దుశ్చరితు ♦ వాక్కృతపాపరసి చూచి సీనన
క్లేశముఁదీర్చి కొంటివవ ♦ లీలఁ గుణాకర! భక్తవత్సలా॥ 33

ఉ॥ వేశ్యలమేలువాఁడవిల ♦ రేయుఁజరించెడి వారిదుర్గతుల్
న్నీతలభక్తిఁగొల్చెడియు ♦ సాధులఁగోర్కెలుఁదీర్చు [illegible]
పూతనఘాతకా! పురుష ♦ పుంగవ! కాంచనచేల! [illegible]నే
నీతిమెలర్పఁగొల్చెదను ♦ నేర్పు[illegible] భక్తవత్సలా॥ 34

ఉ॥ శాంతముతోడనిద్దలఁచు ♦ శత్రు[illegible]
పాంతక! సాధురక్షక! కృ ♦ [illegible]
కాంతలనేలినావు మును ♦ గండదళాక్ష [illegible]రేశ[illegible]!
సంతతమున్నినుందలఁతుఁ ♦ జయ్యన[illegible] భక్తవత్సలా॥ 35

చ అనుదినమున్నినున్మదిని ♦ ఓహోపరమేశ! [illegible]!
యనుచు[illegible]దపోవనానవలి ♦ [illegible]
గనికరమొప్ప నాధ్మ[illegible] ♦ [illegible]
జననముధన్యమౌన[illegible] ♦ [illegible] భక్తవత్సలా॥ 36

ఉ॥ భూమలుదాల్చనేమిరహి ♦ భోగ[illegible]నేమి సం
తోషముఁబొందనేమి గయ ♦ [illegible]యములన్ త్రుంగినేమియుం
గ్లీషునునేర్చనేమి పలు ♦ కేశములం జెనుపంగనేమి సం
తోషముతోడనీదుకృప ♦ తోఁచుటఁదూఁగక భక్తవత్సలా 37

చ॥ మదనునిగన్నతండ్రి! నిను ♦ మానితపూజలొనర్చి మొక్కెదన్
సదమలభక్తినాకొసఁగు ♦ సామివటంచును నమ్మియుంటివన్
బదిలముఁగాఁగఁబ్రోవుము కృ ♦ పాకర! సాధుజనావనా! నినున్
ముదమునభక్తిమైఁగొలతు ♦ మోక్షకరా! నిజభక్తవత్సలా॥ 38

చ॥ ధనమునుగూడఁబెట్టుచును ♦ ధర్మముఁగర్మము మాని లెప్పగా
దనుటనుమాని పున్నెముల ♦ తిరునవుంగక గర్వవృత్తిచే
గనుఁగవగానరాకతమ ♦ కన్నసతీసుతులేరఁటంచుని
న్ననయముఁగొల్వలేరు పర ♦ మార్థవిహీనులు భక్తవత్సలా 39

చ॥ తులువ,దయావిహీనుఁడ, తి ♦ దుష్టుఁడ క్రూరుఁడున్న నేనుఁడా
చిలుకలతోల్త్రిచోపటికిఁ ♦ జీవదల్పఁగ మాహాఁజేయఁగా
దలిచినునెంచి పాదనుజ ♦ దండనకావ్యమంతు వేఁడఁగా
పలువలొసంగిమానసిక ♦ బన్నముఁబాపవె భక్తవత్సలా॥ 40

ఉ॥ నల్లని దేవ! నిన్ను శర ♦ ణాగతవత్సలుఁడంచు నెంచు నా
వల్లవకామినీజనులు ♦ వారిని గ్రీడల [illegible] నుండిన
మెల్లఁగ నేగి వల్వలను ♦ మిక్కిలి [illegible]
నల్లని భూజమెక్కి చెల ♦ [illegible] భక్తవత్సలా॥ 41

చ॥ గ్రహమను వార్ధిలో మునిఁగి ♦ కేశవ [illegible]
గ్రహముచేతఁ జిట్టువడి ♦ కష్ట[illegible]న్ భువిఁ జెందుచునుండఁగ [illegible]
దహతహలాడు మానసులు ♦ తాఁ [illegible] మర్దన! [illegible]
యిహసుఖమున్భరించెదన ♦ [illegible]ంకెట సౌఖ్యము భక్తవత్సలా॥ 42

చ॥ శబరిని మెచ్చి యిచ్చితివి ♦ శాశ్వతస్వర్గసుఖప్రమోదమా
యబల [illegible] పాపము [illegible] ♦ [illegible] బాపితీవు నీ
దుఃఖ[illegible]మెల్ల ఖర ♦ దూషణ రావణ కుంభకర్ణులన్
సబలుల [illegible] ♦ సచ్చరితాత్మక! భక్తవత్సలా 43

ఉ॥ చాపధరా విహార! గుణ ♦ సాగర! సాగరవాస! శ్రీధరా!
పాపిణసఖున్ గుచేలుని న ♦ పారకృపామతిఁ గాంగలించి నీ
వానయవిద్యకోవిదుని ♦ భాగ్య[illegible]నిధిగాఁగఁ జేసి స
న్మానము [illegible] పంపితివి ♦ మానితమూర్తివి! భక్తవత్సలా॥ 44

ఉ॥ చక్ర[illegible]రాజు [illegible] ♦ [illegible] సుందర[illegible]
జక్కదనాలకుప్పవని ♦ [illegible] జేసెడి గోపభామలన్
[illegible] ♦ [illegible] దెల్పుచు [illegible] నాఁటనే
పెక్కు [illegible] పులంగ [illegible] ♦ పెక్కులుసల్పితి భక్తవత్సలా॥ 45

ఉ॥ కొండలమంద నామము ♦ [illegible]చుండెడిన్
[illegible] ♦ [illegible] తెలిచ [illegible] నే
[illegible] ♦ [illegible] తెలుపుంగ నీవు [illegible] నా
చందము నాకు దెల్పుము ని ♦ శాచరమర్దన! భక్తవత్సలా॥ 46

చ॥ మురహర! భక్త[illegible]ప్రి ♦ భూత్తమ! దివ్యమహర్షిసన్నుతా!
గిరిశధరాదిదేవజన ♦ [illegible]పాలితకల్పకంబ! నా
తిరమగునా నిను [illegible] ♦ దప్పక [illegible]గఁ జేయు దేవ! [illegible]
వరవర! [illegible]వంద్య! శర ♦ ణాగతవత్సల! భక్తవత్సలా!॥ 47

ఉ॥ దివ్యపదంబుఁ జెందుదుహ ♦ ధీంత చేరిపు రాజమ్రించునా
నవ్యయశోవిశాలురు న ♦ నాశతమున్నది నిన్ను జెందగ హన
నవ్యము గాంచి చావున ర ♦ సాతలిపాశ్రిస్థిని బొందుచుందురా
భావ్యముఁగాక పాలిన నృ ♦ పాలురు బద్ధగ భక్తవత్సలా॥ 48

చ॥ తలఁపఁగ జన్మముల్పలుపు ♦ ధన్యతఁ గన్గాన వచ్చు మాత్రిలం
గలిగిన మోక్షద్గతిని ♦ గాంచఁగ వచ్చును బీదసాదల
న్నేలిన దృష్టిఁ జూచిభువి ♦ సాక్షి కీర్తిని బొంధవచ్చునో
జం జనళాక్ష! యమునిను ♦ జాటిఁ మాత్రిన భక్తవత్సలా॥ 49

ఉ॥ పర్వత రాజజాతవర ♦ వందిత! యాదవవంశ శేఖరా!
దుర్వినయాళిఖండన! సు ♦ దోర్బల దేవ! జగత్త్రయాబులం
గర్వమదాంధులందున మ ♦ గాజనియింగచితి పీవు నిన్ను శ్రీ
సర్వమయుండ వంచు భువి ♦ జాటెద నిన్నయము భక్తవత్సలా॥ 50

చ॥ చెలిమియొనర్చి పాండవుల ♦ చేతను బాపితివ య్యవివునీ
చెలియలనిచ్చి యర్జునిని ♦ శెంకఁగఁ జేసితి నంతనంబున
న్నలసట బందనియక న ♦ నాతన దృష్టిఁ జూడుమయ్యయా
దలకరముంచి మొక్కెదను ♦ దానవనాశన! భక్తవత్సలా॥ 51

ఉ॥ కూళ, నిశాచరాధిపతి ♦ కుండలు పీడించు వాని గుర్చి, పా
తాళమునందున జన్మము ♦ గాపాడించె ... మేటి, లంకవ
బాలసేయువాఁడు, నిను ♦ బాయుని ... నొందిదా
నాలము ... ♦ ... దవాధిప! భక్తవత్సలా॥ 52

ఉ॥ పావననామ! ... సుజన ♦ పాలక! పాపవిదారణా! హరీ!
పాపకుడున్న మన్నన ♦ వాడి ... నల ... యు చేవ్రదుక
... ♦ దాపస వందిత! నీవ తేజము
ట్లావహమై వెలుంగుదగ ♦ దాధిపసన్నుత! భక్తవత్సలా॥ 53

చ॥ జలములనున్న బుగ్బుదము ♦ చాడ్పున దేహము శాశ్వతంబుగాఁ
గలగని పిమ్మటం దెలివిఁ ♦ గాంచియు నిస్పృహఁ జెందనట్టులీ
చలనముఁ గల్గు సంసరణ ♦ సాగరమీఁదుట కాననిన్ను నేఁ
గొలచెద మోక్షదాయక! యగోచర! గోచర! భక్తవత్సలా॥ 54

ఉ॥ భూతలమందు నొంటవలెఁ ◆ బోఁకరుఁ గల్గియు ఘోరరూపులై
ఖ్యాతివిహీనులై వివిధ ◆ కల్మషులౌ నలక్రూరకర్ములన్
నీతిదలిర్పఁ గూల్చిరమ ◆ ణీయతతో నిజభక్తగణ్యులన్
ఖ్యాతిదలిర్పఁ బ్రోవ్రము వి ◆ ఖండితశాత్రవ! భక్తవత్సలా॥ 55

ఉ॥ పద్మము సూర్యునే మనిని ◆ బాంధవుఁగా వరియించినట్టులో
పద్మదళాక్ష! మోదనుజ ◆ భంజన! కేశవనామ! నామనః
పద్మము నీపదంబులను ◆ బట్టెనుగావున నింకనామనో
పద్మము వీడకుండగదె ◆ సంయమివందిత! భక్తవత్సలా॥ 56

ఉ॥ విరసము గల్గువేళ, తను ◆ వెల్లను గంపమునొందు వేళ, దు
ర్భరమగు దుఃఖవార్ధిఁ బడి ◆ పాయని చింతమునుంగు వేళ, ని
స్బరమకృపానిధీ, సుజన ◆ పాలక, యంచునుతింపవేగ ని
బ్బరమతివై దనర్చునిజ ◆ భక్తుఁడు శత్రుఁడు భక్తవత్సలా 57

ఉ॥ చిచ్చును జూచి కీటకము ◆ చెచ్చెరఁ బచ్చనిపండఁటంచుఁ దా
హెచ్చగునాశఁ బోయిపడి ◆ నింధనమై పడి చచ్చుమాడ్కినో
పచ్చనిచేల! సంసరణ ◆ వహ్నిఁ దగుల్వడి దుర్జనుండు ని
స్సచ్చరితాత్మకా! యాను న ◆ సన్నుతిచేయఁడు భక్తవత్సలా॥ 58

ఉ॥ ఢీకొని మల్లయుద్ధమున ◆ లీలఁ జేసితి ముష్టికాదులన్
యూకపిలావతారమున ◆ నద్భుతలీలలు సల్పితీవునో
పాకటసన్నిశావిభవ! ◆ రక్షితసజ్జన! ధూర్తశిక్షణా!
లోకమయా! విధాతనుతి ◆ లోల! పరాత్పర భక్తవత్సలా॥ 59

చ॥ అరవములున్న హాయుధము ◆ లద్భుతనాదములుందు రంగముల్
కరులను మూహామత్యనిక ◆ కాల్బలముల్ వలువమ్ములుః భువిన్
విరివిగఁ గల్గినర్క నాదిఁ ◆ వేడుకనిన్ భజియింపఁబూడిచెన్
గరివర దా! జయంబుగహిఁ ◆ గాంచఁగఁ జాలఁడు భక్తవత్సలా॥ 60

ఉ॥ చెండితివీవు మద్దులను ◆ జెన్నగ శైశవమందువింతగన్
భండనమందుఁ బాల్చితివి ◆ పర్వతదేహులఁ బాండ్రికాదులన్
ఖండితసర్వశాత్రవ! సు ◆ కార్ముకఖేలన! శిష్టపాలనా!
దండమునర్తునన్ గని ము ◆ దంబునఁగంగదె భక్తవత్సలా॥ 61

చ॥ పుడమిని లుబ్ధమానవులు ♦ పూనికతో నొనరింతు రిద్ధరిత్రులన్
జడమతులౌ నరాధముల ♦ నన్నుతిఁ జేసిన నేమికీర్తియౌ
కడలినివాస! యోగివిబుధ ♦ కల్పక! యద్రిధరా! ధరాధరా!
చెడెదరు మోహవార్ధిఁ బడి ♦ చింతలపాలయి భక్తవత్సలా॥ 62

చ॥ వినుఁగనివందనల్సలుప ♦ నిన్ను వినంగ, స్తుతింపఁగా, విలస
ద్వినయచరిత్ర! హస్తములు ♦ వీనులు, వాక్కును, ధన్యమయ్యెనన్
దనియఁగఁజేయుమయ్య తమ ♦ తారకనామము యోగము న్మదిన్
జొనిపినదాదయన్ గనుము ♦ జోతలొనర్చెద భక్తవత్సలా॥ 63

చ॥ నినుమదిలోఁ గనంగొనఁగ ♦ నిస్తుల సౌఖ్యములబ్బునయ్యదా
నినుగొలువంగ వేగనవ ♦ నంబరమార్గముఁ గాంచవచ్చునో
వినయవిధేయ! భక్తనుత! ♦ భీకరరూప విశాలనేత్ర! యో
దనుజవిపక్ష! పక్షిరుల ♦ ధన్యతురంగ! సుభక్తవత్సలా॥ 64

చ॥ ఖలులు త్రిమూర్తులప్తిని బ్రి ♦ కల్మషులంగడు వల్గుచున్నవాన్
దలఁచఁగఁ జాలరట్టిసుకృ ♦ తార్థవిహీనులనేక భంగులీ
యిలఁ జరియించిపిమ్మటన ♦ హీనపతి చే యమపట్టణంబున
న్మెలఁగుచునుందురయ్యది వి ♦ నీతుల నైజము భక్తవత్సలా॥ 65

ఉ॥ దుష్టజనఘ్న! నిన్నుఁ గొల ♦ తున్నదినొండొక దేవుఁ గొల్వఁగా
నిష్టములేదు యోగినుత ♦ నీరజలోచన! నిన్దలంపఁగాఁ
గష్టములన్నియుం దొలఁగుఁ ♦ గాదె దయుంచు కాలకన్
దృష్టిని మోక్షమిత్తువు కదు ♦ దీనుఁడ నంబడు భక్తవత్సలా॥ 66

ఉ॥ శరణనఁగావ లేదెమును ♦ శౌర్యగభీర! కరిన్ ముదంబున
స్వర్ణములోనఁగ లేదె యల ♦ దాశరథాధునపుడ దయార్ద్ర! న
న్మరతు వెదురు భక్తిరతి ♦ మానితినే కృపఁజూపరాదె యో
గనడతురంగ! రంగ! హరి! ♦ కంజవిలోచన! భక్తవత్సలా॥ 67

చ॥ వెలఁగలరత్నహారములు ♦ వేనవేలదు ధరించుభూషలున్
గలిమియు ద్రవ్యముల్వివిధ ♦ కాంచనముల్ తులనొక్కపక్షను
జ్వలముగుభక్తియొక్కటియుఁ ♦ జయ్యన రెండవపక్షి వేసియున్
వలనుగఁ జూచినన్ మిగుల ♦ భారము భక్తియె భక్తవత్సలా॥ 68

ఉ॥ ఎవ్వని తేజమంతయును ♦ నిందిరమానసమంటియుండునో
రెవ్వనిరూపమునుఁగనిన ♦ నెంతయుసంతసమందుచుందురో
యెవ్వనికీర్తనల్ సలుప ♦ నెట్టివినీతులనైనఁబ్రోచునో
యవ్వనజాతనేత్రుఁడవ ♦ వ తుఁడ వారయభక్తవత్సలా! 69

చ॥ ఘనగుణశాలి! నిన్నని య ♦ కల్మషుఁడౌ ధ్రువుఁడే మొసంగెనా
వనచరనాథుఁడర్జుఁడ ♦ పారముగాధనమే మొసంగెన
ర్జుననృపుఁడేమికానుకనొ ♦ సంగెఁగృపామతి వారిఁబ్రోచవే,
నినుననిశంబుఁగొల్చెదను ♦ నేర్పునఁగావవె భక్తవత్సలా! 70

ఉ॥ కొండలమూఁదునీవయిన ♦ గోపఁపుదృష్టినిరాళ్ళవర్షముం
మెండుగఁగ్రాఁజేయుటతి ♦ మీఁత్రినశక్తియుతుండవైగిఁక
చెందుకఁబైకినెత్తిరహిఁ ♦ జేరఁగఁజేసితి గోపగోపులం
నిందుమనమ్ముఁగ్రమ్మిగుల ♦ నేర్పునఁగావవె భక్తవత్సలా! 71

ను॥ అటుకులమ్ముక్కియుఁ మిగుల ♦ నాత్రిఁజెందితి చేలుఁగావవే
తటుకునయూరకిందిరను ♦ దగ్గితగానుతిసల్పఁబ్రోవవే
వటువగురూపుఁదాల్చిబలి ♦ పద్దునేగిసురేంద్రుఁగావవే
విటలకయండనైగొలతు ♦ నే, ననుగావవె భక్తవత్సలా! 72

చ॥ కరివరనాథులన్ భువిని ♦ గావఁగనేగితొ కూరకర్ములన్
మురముసఁగూల్పనేగితివొ ♦ తోయజనేత్రిల గబ్బిగుబ్బలన్
మరగితివో ననున్ దయను ♦ మఘ్రుపఁబ్రోవఁగ రావదేలనో
వరద గుణాతివైభవ!వి ♦ పక్ష విపక్షక! భక్తవత్సలా! 73

చ॥ యదుకులనాథ! యెవ్వరిఁగ ♦ నాత్మదలంచితి నీవునన్నునీ
పదములఁబాయఁజాలనని ♦ పంతమువట్టినయట్టి భక్తుఁడన్
సదమలముక్తిఁగోరెదను నన్నుతిఁజేయుము నిన్నుఁగొల్చెదన్
ఐదమునొసంగుమయ్య నను ♦ ముద్దుగదనమ్మదభక్తవత్సలా 74

ఉ॥ ఏనుఁగునీదలంచఁగన ♦ దేటికిఁగాచితి నిక్కమా హమా?
శ్రీనుతకీర్తిశాలిని గు ♦ చేలుని బ్రోచితి నిక్కమౌనొ?
చానయహల్యశాపము ను ♦ జక్కఁగఁదీర్చితి నిక్కమౌనొ?
నేనుపముండనే? శలవ ♦ నే? ననుఁబ్రోవవె భక్తవత్సలా! 75

ఉ॥ అంగవిహీనుఁడైనఁ జతు ♦ రంగబలాన్వితుఁడైన, భీతుఁడై
సంగర రంగమందు నిల ♦ వంచలితాత్ముఁడైనఁ గానివా
రాంగనలన్ సదాగవయు ♦ నట్టిఁడుఁ గాని నినున్ దలంపరా
జ్యాంగములన్నియున్ గలిఁగి ♦ సౌఖ్యమునొందును భక్తవత్సలా॥ 76

చ॥ కరమున కార్తవీర్యుని శిరంబునుద్రుంచవె యుగ్రహంబునన్
సుమశరరూప! పాండవుల ♦ నూదుసుయోధను పుత్రమిత్రులన్
సమయఁగఁ జేయవే మునుపు ♦ చక్రధరా! పలుమాటలేల, పా
పముల నడంచి నన్నుఁబ్రోచి ♦ పాలనసేయుము భక్తవత్సలా। 77

ఉ॥ నిస్తుల సౌఖ్యదాయక! ము ♦ నీశ్వరవందిత పాదపంకజా!
కౌస్తుభవక్ష! రక్షితబ ♦ కాసుర మర్దన! పాపశిక్ష! నీ
నేస్తముఁ గల్గికిద్దయన ♦ నిర్ నవాకారుఁడవై శివల్గుసన్
బ్రస్తుతమేలుమయ్యనినుఁ ♦ బ్బ్రరుగొల్చెద భక్తవత్సలా॥ 78

చ॥ విపినముఁ జేరినంతటని ♦ పీడు నొక్కటఁపు నష్టకార్యముల్
తపమొనరింపఁబాటుపడ ♦ దప్పక పద్మజావ్రితలెవ్వఁగాఁ
గృపగలదే నిరంతరముఁ ♦ గూర్మిలఁ గొల్వగ గోపసింహనీ
దుపదములే మదిన్ గొలతు ♦ దుర్జనమర్దన! భక్తవత్సలా! 79

చ॥ వెలఁగుచు భక్తియుక్తుఁడయి ♦ చేరియు సన్నుతిసల్పవా నిసాం
పటరగ మోక్షదాయక! కృ ♦ పందరిజేస్తువు దుర్గుణాన్వితుల్
పాపయులుకన్ నిన్నున్ మదిని ♦ బ్రోవ్సలవైర నిరీక్షణంబులన్
వెలఁగినవారిఁగూర్చెదవ ♦ మేయగుణాకర! భక్తవత్సలా 80

చ॥ నిలయము వార్ధితుల్యము వి ♦ సీతులు దానినెరుంగఁజాలరా
ఖలులట మూర్ఖచిత్తులటఁ ♦ గష్టతరంబగు మృత్యుదేవితా
వలచిన యప్పుడానగు ♦ భాస్కరవందిత! కష్టనష్టముల్
దెలి ఁగరాదు దోల్దాలుత ♦ దీనజనావన! భక్తవత్సలా। 81

ఉ॥ ఈశుఁడవీవె సర్వజగ ♦ దీశుఁడవ ర్యసీవెవాదు హ్వా
త్రోశముసఁమఁజొచ్చికల ♦ కోర్కెలనిచ్చియుఁబ్రోవుమయ్యనా
యాశలఁదీర్పఁబోకఁ జెర ♦ మార్గమొసఁగుము భానుకోటిసం
కాశ! రమేశ! దుష్టజన ♦ నాశ! మహోజ్జ్వల భక్తవత్సలా। 82

ఉ॥ శేయుపథంబులందలంచి ♦ వేదకన్ని భక్తియుతత్త్వభక్తుతో
మూలసన్ని! సమస్తజల ♦ మంత్రయానంద్రముంజేయకరేతు
మిగులుపనిన్ స్తుతించుటలు ♦ మేశనుతా! యదివిసికొజేందుకన్
బాయసవీక్షణంబులను ♦ బాగుగఁజూడుమా భక్తవత్సలా॥ 83

ఉ॥ ధీవర! కావరాఁగదవె ♦ ధీరవరేణ్యా! సుధీజనేశ! గా
ధావర! నీమభర్తుఁడను ♦ ధర్మగుణాకర! సుశ్రీపావనా!
భావజరూప! నిన్ బాగడ ♦ బ్రహ్మపురాణులకైనశక్యమే
బ్రోవుము మొక్కెదన్ గొనుము ♦ పోషణఁజేయుమ భక్తవత్సలా॥

చ॥ సకలమునీంద్రమాయమెయ ♦ సాధ్యములేదిలనీదు నెంచఁగన్
నికటమహేంద్ర వైభవ! వి ♦ నీతవివేక! శాంతసాంతకా!
మకుటకిరీటసంకలిత ♦ మహోన్నత తేజ! యాశ్రితసమాజ! దు
ర్మకరకఠాంతకా! విబుధ ♦ మండలవందిత! భక్తవత్సలా॥ 85

చ॥ కవికనివార్థలోఁబడెను ♦ కష్టునికైవడి దుశ్చరిత్రుఁడై
ధనమునుదారఁ బుత్రులను ♦ దగ్గిరమోహముఁ జెందితాను నిన్
గనుటమొఱుంగలేఁడటులఁ ♦ గాంచునవానిల శ్రీసుఖావళుల్
చను; దరిద్రిమబ్బదె, నిజాంగమువ్రయ్యదె, భక్తవత్సలా॥ 86

చం॥ రజనిఁ గూల్చుటల్ దనుజ ♦ లంబటిమూర్చుటకంసు ద్రుంచుటల్
విజయాకరా! దయానిధి! శు ♦ భేశరణాశ్రిత! నీదులీలలా
విజయుఁడు నీవుఁ గూడియున ♦ భేద్యముశౌర్యనిందు త్రోఁటవే
గజిబిజిలేకయున్ దహన ♦ కార్యము సేయరె భక్తవత్సలా॥ 87

ఉ॥ టంకములీయవేఁడెదవు ♦ దండను ధర్మములాచరింపఁగా
సంకటబాధఁ బాపియుల ♦ సాధులఁ బ్రోవుమునిన్ను గొల్వఁగా
బొంకక మిడందిద్వైవుమల ♦ బుద్ధివిహీనుల శిష్టరక్షణా!
పంకజలోచనా! సకల ♦ పండితపోషణా! భక్తివత్సలా॥ 88

ఉ॥ చిత్రవిచిత్రలీలల వి ♦ శేషరణంబున [illegible] గించుచున్నవే
పుత్రునినొప్పియొజ్జకును ♦ పూర్ణముగా [illegible] నుచే
శత్రునమూహముసదుమిమి ♦ నారసలోచన రుక్మిణీమణిన్
జిత్రముగాఁగఁ జేకొనవె ♦ జిత్తమొల్వఁగ భక్తివత్సలా॥ 89

చ॥ నినుఁ గనమందు నెంచిభువి ♦ మెంతయు మెప్పిఁ కినవాఁడు ధన్యుఁడా
ఘనమతి జెందుస్వర్గమును ♦ గౌతుక మొప్పఁగఁ నీదు నామముల్
వినినఁ జెలిం పరల్ మదిని ♦ వేడుకలబ్బును గాననిన్ను నే
ఘనమతినై నుతింతుఁ ♦ గౌతుకలీలల భక్తవత్సలా॥ 90

ఉ॥ కొండను నీవు ఁడం ... టి ♦ కొండను సృష్టిలయాదికారణుం
డంకురుగాని కేశవ! ప ♦ రాత్పర! యన్ని యునీకె చెల్లునిన్
డెందములోన నెంచెదకే ♦ డిందిదయన్ గని బ్రోవుము చక్రియో
మందరశైలధార! పర ♦ మాత్మ! రమాప్రియ! భక్తవత్సలా॥ 91

ఉ॥ నీనగవుల్ విలాసములు ♦ నీసుధఁ జిల్కెడు ముద్దుమాటలున్
మానితమైన నృత్యములు ♦ మానుఁగ నెంచఁ జేయుమయ్య యో
గానమహాకళానిధి! బ ♦ కాసురమర్దన! వంశవర్ధనా!
నేనొనరింతు మ్రొక్కులన ♦ నేకశతంబులు భక్తవత్సలా॥ 92

చ॥ కసయగు పచ్చికాయ తగు ♦ కాలమునన్ ఫలియించు రీతినో
కుసుమశరాదివంద్య! నిను ♦ గోరిన కోరికలన్ని కాయమున్
గసుఁదొలఁగంగఁ జేయఁదగు ♦ కాలము దేయటుఁ గాన వానిలోఁ
బసఁగలుఁగంగఁ జేయుమతి ♦ వంత మెలర్పఁగ భక్తవత్సలా॥ 93

చ॥ ధనికులు దబ్బరల్ వలుక ♦ తథ్యములంచు మదిందలంతురే
పనికయినన్ గడంగుదురు ♦ పాపులు, కాపురుషుల్ మదాంధులై
ధనము గడించువానిదరి ♦ దాతలరీతిని జేరి కొండెముల్
కనికరమొప్పఁ బల్కుదురు ♦ గౌరవహీనులు భక్తవత్సలా॥ 94

ఉ॥ తుంబురనారదప్రముఖ ♦ మర్దకనాశన! పాపశోషణా!
యంబుజనాభ! కేశవ! య ♦ నంత! పరాత్పర! శౌరి! త్రైవిధా
నంబులనే నినుం గొలఁతు ♦ నైల్యశరీర! బిరాన రారహృ
ద్యంబగు పద్యజాలముల ♦ నర్పణఁ జేసితి భక్తవత్సలా॥ 95

ఉ॥ వందఁగలుంగ వాకెములు ♦ వైరము గాఁబడవఁదలక్ ఖలుల్
డెందఁగఁ గోరుచుందురది ♦ డెందిన లక్షను బొందకెంతయున్
డెందమునందుఁ గోరుదురు ♦ శీవిగలిర్పఁ గలక్షు గల్గనా
నందముఁ జెందరాకలకు ♦ నంతముఁ గాసరు భక్తవత్సలా! 96

చ॥ మఱువఁగ వచ్చుఁ దన్నుఁ గని ♦ మత్సరమొందిన వాని పాపులన్
మఱువఁగ వచ్చుఁ గ్రాహకులను ♦ మానవిహీనుల మూర్ఖచిత్తులన్
మఱువఁగ వచ్చు వేఁగఁబర ♦ మార్గవిహీనులనైనఁ గానిదా
మఱువఁగ రాదు భక్తులన ♦ మానుషభీతుల భక్తవత్సలా॥ 9

చ॥ విరులసుధారసంబులను ♦ వేడుక భృంగము గ్రోలు మాడ్కి నో
మరకతవజ్రసంయుత న ♦ మూనసుతేజకిరీటధారణా!
శరణమటంచు సన్నిధిని ♦ స్వాంతము శాంతముగాఁగఁ జేరి నే
మఱువక భక్తినాబరఁగు ♦ మాధురిఁ గ్రోలెద భక్తవత్సలా॥ 9

చ॥ ఒకపరి యీ జగంబులను ♦ నొప్పుగఁ గుక్షి నిమిడ్చి కొంచు వే
ఱొకపరి బైకి బావిడచి ♦ యొక్కొక లీలలు సల్పువాఁడవో
సకలమదాంధదానవసు ♦ శాత్రవ! నిర్జననాథ! మాధవా!
సకలచరాచరాధిపతి ♦ శాశ్వతరూపక! భక్తవత్సలా! 99

చ॥ జలదకళాత్మ! నీవు ముని ♦ శాచరవైరి! హలాయుధుండు!స
త్యలఘులు గోపబాలకులు ♦ దాత్తముదంబునఁ జల్దికావడుల్
వలసినయట్టి భక్ష్యముల ♦ వారణలీలలఁ గొంచు నేగి యూన్
జెలఁగి రికాననంబులవి ♦ శేషసుఖంబుల భక్తవత్సలా! 100

ఉ॥ కంసవిమర్దనా! దనుజ ♦ ఖండన! భక్తజనాళిపాపవి
ధ్వంసకరా, మురాసురవి ♦ పక్ష! వియచ్చరకోటినాథ!వి
ద్వాంసులపాలికల్పక! వ ♦ దాన్యకృపానిధి! దుశ్చరిత్రులౌ
హింసకయొనర్చు సజ్జనుల ♦ నేలెద వీవిల భక్తవత్సలా॥ 101

చ॥ జనకుఁడు వేదవేత్త, గుణ ♦ వంతుఁడు, వ్యాకరణాదిశాస్త్రముల్
గనిన మహాత్ముఁడా,ర్య జన ♦ గణ్యుఁడు, పుణ్యుఁడు, ప్రేమతోడ నా
యనఁ గని స్వర్గవీధిని ని ♦ రంతసుఖాంబుధి మగ్నుఁ జేయుమా
సనకసనందనాదిముని ♦ సత్తమవందిత భక్తవత్సలా॥ 102

చ॥ జనకుఁడు పిన్ననాటనె ని ♦ జంబదిస్వర్గపురంబుఁ జేరె నా
యనుజులు పిన్నలౌటయని ♦ నాదరలీలలఁ బెంచినట్టి మ
జ్జనని బ్రోవుమయ్య గిరి ♦ జాతవరాదిసురాళివంద్య! నన్
మనువుము భక్తిసాంద్రునిగఁ ♦ బేర్మి యొనర్చు భక్తవత్సలా॥ 103

ఉ॥ తోయిత నిన్ను గొల్చిన ◆ గోత్రపతీశుల జేరు వేఁడ నా
రాయణ మూర్తి వండినది ◆ రంగం! మానుఁడ నేను, సూర్యనా
రాయణమూర్తి నామక ◆ రాంబుజముల్ దలమంచి మ్రొక్కెదన్
త్రోయుజమిన్న తేజ! భయ ◆ త్రోనమ! బ్రోవుము! భక్తవత్సలా॥ 104

ఉ॥ లక్షణమే గనేమియుల ◆ లావుపఠింపఁగ లేను శాస్త్రసం
శిక్షణ యొకింతలేదు. కృషిఁ ◆ జేయఁగ లేదితరాంశమేదియున్
బక్షికులాధిరాజవర ◆ పాలక! నీదగు భక్తియుక్తిచే
దీక్షవహించి చెప్పితిని ◆ దీని గైకొను! భక్తవత్సలా॥ 105

చ॥ తెలుపనయోగ్యతంగల్గనది ◆ తెల్లముజేయఁగ నెంచి సత్వరం
బుగ్రిల దరిఁజేరి నేర్చితిని ◆ దోరఁపుఁగబ్బము దీనఁదప్పులన్
దెలియఁగఁజేసి దిద్దుఁడని ◆ ధీవరులన్ బ్రతిమాలినాఁడనో
సలలిత దృష్టిశీల! నర ◆ సారథి! బ్రోవుము భక్తవత్సలా॥ 106

ఉ॥ హాయనశకనాన విర్వదికి ◆ నొక్కటి తక్కువ యైన మూడులన్
కానఁగ నొప్పుగంద నిర్వదియు ◆ దానికిఁ బిమ్మట నాల్గువైచి యా
భానునమాన! కూడనగు ◆ వత్సరమందున దీనినెంతయున్
బూనికతో నినున్ దలఁచి ◆ పూర్తియొనర్చితి భక్తవత్సలా॥ 107

ఉ॥ మంగళమార్గదీనుత! శ ◆ మాదిగుణాకర! శ్రీశ్రితావనా!
మంగళమానస ధీజన స ◆ మాజ విశిష్టపరాత్పరేశ్వరా!
మంగళ సుజ్ఞానివర! ◆ మాన్యనుతా! చిరకీర్తిమంత! యా
మంగళదేవ! పాపహర! ◆ మౌక్తిక ధారణ! భక్తవత్సలా॥ 108

స ం పూ ర్ణ ము



మహాకాళీ ప్రెస్, విజయనగరం.

13668